నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | మే 29, 2024 | www.navatelangana.com

రెండు కార్లు ఢీ:పలువురికి గాయాలు

నవతెలంగాణ గండీడ్
ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొని పలువురికి గాయాలైన ఘటనమండల పరిధిలోనిఅంచన్ పల్లి గేటు సమీపంలో ఎన్ హెచ్ 167ఎన్ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన కథనం ప్రకారం మహబూబ్ నగర్ నుండి ఉద్యోగరీత్యా పంచాయతీ కార్యదర్శులు తమ సొంత కారులో మండలకేంద్రానికి వస్తూఉంటే అంచన్ పల్లి గేటు సమీపంలో తాండూర్ నుండి మహబూబ్ నగర్ వైపు వెళ్తున్న బెలెనో కారు ఎన్ హెచ్ రహదారి పనులు జరగడంతో కంకర రోడ్డుపై అతివేగంతో అజాగ్రత్తగా నడపడం వలన ఎదురుగా వస్తున్న కారునుఢీ కొంది.ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి.కార్లు అతివేగంగా తగలడం వల్ల ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయ్యాయి.స్వల్పంగా గాయపడిన వారిని మహమ్మదాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.మెరుగైన వైద్యం కోసం పలువురు మహబూబ్ నగర్ అస్పత్రికి వెళ్ళారు.ఘటనా స్థలానికి వెంటనే మండల ఎంపీడీవో దేవన్న చేరుకొని ప్రమాద తీరును వారి సిబ్బం దిని అడిగి తెలుసుకున్నారు.మహమ్మదాబాద్ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి ఫిర్యాదు మేర కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

ఆకలి రహిత ప్రపంచం కోసం మల్ల బార్ కృషి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
ప్రపంచవ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం ఆధ్వర్యంలో ఆకలితో అల మటిస్తున్న వారిని ఆదుకోవడం కోసం మల్లా బార్ గ్రూప్ అనేక కార్యక్రమాలు చేపడు తుందని మహ బూబ్‌నగర్ జిల్లా మల్లాబార్ గోల్డెన్ డైమండ్ షోరూం స్టోర్ హెడ్ అఖిల్ నజీర్ అన్నారు. మంగళవారం వరల్డ్ హంగర్ డే సందర్భంగా స్థానిక పేదలు నివసించే కాలనీలో పండ్లు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎస్ఎస్‌గుట్ట కౌన్సిలర్ ముజామిల్ మొహిద్దిన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనట్లు వారు తెలిపారు. జరిగిన కార్యక్రమంలో అఖిల్ నజీర్ మాట్లాడుతూ మా సంస్థ చైర్మన్ ఎంపీ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రపంచంలోని అనేక దేశాలలో మా షోరూమ్ ఉన్న ప్రాంతాలలో పేదలను ఆదుకునేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

పల్లె ప్రకృతిపై పర్యవేక్షణ కరువు

- నాటిన సమయంలో ఉన్న... ఉత్సాహం పర్యవేక్షణ బాధ్యత లేకపాయే ?
- చేసిన పనులకే బిల్లులు రాలేదు
- ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటిన వైనం
- మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే : గ్రామస్తులు

గత బి ఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా హరితహారం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. గత ప్రభుత్వంలో ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీని ఏర్పాటు చేసి, ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. అదేవిధంగా బృహత్ పల్లె ప్రకృతి వనం పెద్ద గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రకృతి వనాల పేరుతో లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేశారు. గ్రామపంచాయతీ , జాతీయ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల భాగస్వామ్యంతో లక్షలాది మొక్కలు నాటించి, నాటిన మొక్కలు లెక్కలకే పరిమితం తప్ప వాటి సంరక్షణ పై అధికారుల పర్యవేక్షణ కరువైంది. సమయంలో ఉన్న ఉత్సాహం లేకపోవడంతో ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలు, ఎండి పోవడం వల్ల కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవు తుందని ఆయా గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ- వీపనగండ్ల
మండలంలో 14 గ్రామపంచాయతీలో సుమారు ఎకరా పొలంలో 14 పల్లె ప్రకృతి ఏర్పాటు చేశారు. అదే విధంగా మండల కేంద్రం వీపనగండ్లలో ఐదు ఎకరాలల కేటాయించారు. 24 లక్షలు కేటాయించి వాటి నిర్వహణకు 10లక్షల 19 వేల రూపాయలు ఖర్చయినట్లు, గోపాల్ దీన్నే లో 5 ఎకరాలు కేటాయించారు. 24 లక్షలు మంజూరు కాగా 12లక్షల69 వేల రూపాయలు ఖర్చయి నట్లు తెలిపారు.అదేవిధంగా కల్వరాలలో 5 ఎకరాలు కేటాయించారు.24 లక్షలకు గాను 13 లక్షల 18 వేల రూపాయలు ఖర్చయినట్లు పుల్గర్చర్లలో 5 ఎకరాలు కేటాయించారు.24 లక్షలగాను 5 లక్షల 60 వేల రూపాయలు ఖర్చు అయినట్లు, తూముకుంటలో పది ఎకరాలు కేటాయించారు.సుమారు 42 లక్షలు కేటాయించగా 16 లక్షల 40 వేల రూపాయలు బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు, చేయడానికి ఖర్చయినట్లు అధికారులు పేర్కొంటున్నారు.2021 సంవత్సరంలో లక్షలలో మొక్కలు నాటారు. వాటి నిర్వహణ ఏడాది పాటు ఉపాధి హామీ అధికారులు పర్యవేక్షణ చేశారు. ఏడాది దాటిన తర్వాత గ్రామ పంచా యతీ అధికారులకు నిర్వహణ అప్పచెప్పారు. వీపనగండ్ల బృహత్ పల్లె ప్రకృతి



వనంలో మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు విద్యుత్ సౌకర్యంతో పాటు బోరు వేసి మోటర్ అమర్చరని తెలిపారు. తూముకుంటలో బోరు వేసి వదిలేశారు. గోపాల్ దీన్నే, పుల్గర్ చర్ల, కల్వరాల్ల గ్రామాల్లో మాత్రమే బృహత్ పల్లె ప్రకృతి వనాలు 70శాతం మొక్కలు ఎండిపోకుండా ఉన్నాయి. వీపనగండ్లలో 20శాతం మొక్కలు కూడా లేవు. తూముకుంట మొక్కలు ఎదిగిన తర్వాత వాటి నిర్వహణ, నీటి వసతి లేకపోవడంతో వెళ్లిపోవడం జరిగింది. దీంట్లో 30 శాతం మొక్కలు సరిగా లేవు. ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీలో, ప్రభుత్వ కార్యాలయంలో ప్రధాన రహదారులు, ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటారు. కొన్ని గ్రామాల్లో మొక్కలు ఉన్నాయి. కొన్ని గ్రామాలలో రక్షణ లేకుండా,పర్యవేక్షణలేకపోవడంతో ఎండిపోవడం జరిగింది. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యంగా మొక్కలు పూర్తిగా ఎండిపోవడం,లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బోరు బోరు వేసి మోటర్ అమర్చిన చెట్లకు నీళ్లు పట్టే నాధుడు కరువయ్యారు అన్ని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో నాటాల్సిన మొక్కలు జనవరి ,ఫిబ్రవరి నెలలో నాటడం వల్ల మొక్కలు ఇరగలేదన్నారు.కొన్ని ఎదిగిన మొక్కలు కూడా ఈ సంవత్సరం వర్షాకాలంలో వర్షాలు సరిగ్గా కురువకపోవడం నీటి ఎద్దడి వలన మొక్కలు ఎండిపోయినట్లు అధికారులు చెప్తున్నారు. గ్రామాలల్లో మొక్కలు ఎండిపోకుండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీళ్లు పోస్తూ ఉన్న ఎండ వేడిమికి మొక్కలు బతకడం లేదని గ్రామ స్థాయి అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మొక్కల నిర్వహణకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్న ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడంలేదని, లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని మండల ప్రజలు మండల వ్యక్తం చేస్తున్నారు.

చేసిన పనులకే బిల్లులు రాలేదు

వీపనగండ్లలో బృహత్ పల్లె ప్రకృతి వనంలో చేసిన పనులకు మాత్రం బిల్లులు రాలేదని నాటిన మొక్కలు ఎండిపోతే ఏం చేయాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.
నరేష్ గౌడ్, వీపనగండ్ల పంచాయతీ కార్యదర్శి

అధికారుల పర్యవేక్షణ కరువు

ప్రభుత్వ ఆదేశాను సారం హడావిడిగా మొక్కలు నాటిస్తారు. కానీ వాటి నిర్వహణ, రక్షణ పై అధికారుల సమన్వయ లోపంతో మొక్కలు ఎండి పోతున్నాయి. గ్రామాలలో ఆశించిన స్థాయిలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.
కృష్ణయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు

ఆర్‌టిఏ కార్యాలయంలో ఏసీబీ దాడులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లి దగ్గర ఉన్న జిల్లా వాహన రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మధ్యాహ్నం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. మంగళవారం అవినీతి నిరోధక శాఖ డిఎస్పి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడుల్లో పాల్గొని 3 ప్రవేట్ ఏజెంట్లు అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కొంతమంది వ్యక్తుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఇక్కడ ఆకస్మికంగా తనిఖీలు చేసి అన్ని ఫైళ్లను క్షుణంగా విచారించినట్లు వారు వెల్లడించారు. కొంతమంది ప్రైవేట్ ఏజెంట్లు కొత్తగా డ్రైవింగ్ కోసం వచ్చే వారి నుండి డబ్బులు తీసుకొని వారి వాహనాలలోనే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిసిందన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ కూడా ప్రైవేటు వ్యక్తుల ద్వారానే జరుగుతున్నట్టు సమాచారం ఉందని ఆ మేరకే ఇక్కడ దాడులు నిర్వహించినట్లు వారు. ప్రస్తుతం జిల్లా వాహన రిజిస్ట్రేషన్ అధికారి మోటార్ వాహన అధికారి ఇద్దరు సెల్లులో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఎలాంటి డబ్బు లభించలేదని ఆ ముగ్గురు వ్యక్తులను పై రాష్ట్ర పై అధికారులకు నివేదిక ఇస్తామని వారి ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని వెల్లడించారు.జిల్లాలో ఎక్కడైనా అవినీతి జరుగుతున్నట్లు తెలిస్తే పౌరులు మాకు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి మాతో సహకరించాలని కోరారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి అని వక్తలు ప్రశంసించారు. మంగళవారం పాలమూరు సాహితి ఆధ్వర్యంలో తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాళోజీ హాల్ లో జరిగిన " బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి" గ్రంథావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో పరిశోధనరంగంలో విశేష కృషి చేసిన సురవరం తెలుగు సాహిత్యంలో అగ్రగణ్యుడని కొనియాడారు.ఎంతో విలువైన సాహిత్యాన్ని సమాజానికి అందించిన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. మొదటి సార్వత్రిక ఎన్నికలలో వనపర్తి జిల్లా నుంచి మొదటి ఎమ్మెల్యేగా ఎన్నికైన సురవరం పరిశోధనరంగంలో విశేష కృషి చేసారన్నారు.ఆంధ్రుల సాంఘీక చరిత్ర ఆయనకు గొప్ప పేరును తీసుకు వచ్చిందన్నారు.ఆయన పరిశోధన నేటి తరానికి అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ప్రత్యేక అతిథి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి, గ్రంథ సంపాదకులు డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి , సంస్థ అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ డాక్టర్ జి.చిన్నారెడ్డికి పాలమూరు కవులు, రచయితల పక్షాన ఒక వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలి చైర్మన్ బాద్మి శివకుమార్, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ యువనేత ఏ.పీ. మిథున్ రెడ్డి, లుంబిని పాఠశాల డైరెక్టర్ కె.లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సురవరం ప్రతాప రెడ్డి 128వ జయంతోత్సవం



నవ తెలంగాణ మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో గల సురవరం ప్రతాప రెడ్డి జయంతి సందర్భంగా పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సురవరం ప్రతాప రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి,గౌరవ అతిథులు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ప్రముఖ న్యాయవాది మనోహర్ రెడ్డి ,స్థానిక కౌన్సిల్లర్స్ కట్టా రవికిషన్ రెడ్డి,నీరజ విఠల్ రెడ్డి ,రావుల అనంత్ రెడ్డి పాలమూరు రెడ్డి సేవా సమితి,ఉమ్మడి పాలమూరు జిల్లా కమిటీ అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి,ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి ,కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి,కార్యవర్గ సభ్యులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి :జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ)లోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్ని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ)లో జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని, ఇట్టి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం ఉదయం 9:30 గంటలలోపే జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయాలని చెప్పారు. మండల కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీ ల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



వర్ధమాన దేశాలపై అమెరికా పెత్తనం నశించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవ తెలంగాణ-
ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
వర్ధమాన దేశాలపై అమెరికా పెత్తనం నశించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల్లో హాజరై మాట్లా డుతూ దేశాలపై అమెరికా సాగిస్తున్న ధమన కాండ, పెత్తనం, ఆంక్షలు, యుద్ధాలను తక్షణమే ఆపాలన్నారు. ప్రధానంగా పాలస్తీనా దేశం పైన గత సంవత్సరం కాలంగా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని అమెరికా ప్రోత్సాహంతోనే జరుగు తుందన్నారు. 1942లోనే పాలస్తీనా, ఇజ్రాయిల్ భూభాగాలను గుర్తించారని తెలిపారు. ప్రస్తుతం పాలస్తీనా భూములను ఇజ్రాయిల్ ఆక్రమిస్తూ ప్రపంచంలో ఉన్న యూదులందరిని తెచ్చి పాలస్తీనా భూభాగాల్లో నివాసాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికీ పాలాస్తినా భూభాగాన్ని 25 శాతం పైన ఆక్రమించి యూదులను నివాసాల ఏర్పాటు చేసిందన్నారు. సుమారు ఎనిమిది లక్షల పాలస్తీనా ప్రజలు భయంతో వలస వెళ్లారన్నారు. .35 వేల మందిని యుద్ధంలో చంపబడ్డారని. ఇందులో మహిళలు చిన్నపిల్లలే అత్యధికులు అన్నారు.లక్ష మంది పైన గాయపడ్డారని. ఈ యుద్ధాన్ని అమెరికా ప్రోత్సాహం తో భారతదేశం కూడా వంత పలికిందని. యుద్ధ సామాగ్రిని కూడా మోడీ ప్రభుత్వం పంపితే స్పెయిన్ దేశంలో పట్టుబడిందని ఆయన తెలిపారు.143 దేశాలు పాలస్తీనాకు మద్దతు పలికారని గుర్తుచేశారు. అమెరికా, బ్రిటన్, జర్మనీ ,జపాన్ సామ్రాజ్యవాదా దేశాల అడుగులకు మడుగులొత్తే విధంగా మోడీ ప్రభుత్వ వ్యవహార ఉందని ఆయన ధ్వజమెత్తారు. రష్యా ఉక్రేన్ యుద్ధం కూడా అమెరికా ప్రోత్సాహ ంతోనే జరుగుతుందన్నారు. దీని విషయంలో భారతదేశం తటస్థ వైఖరి అవలంబి ందన్నారు. త్వరలోనే బ్రిటన్,దక్షిణ ఆఫ్రికాల లోను ఎన్నికల రాబోతున్నాయని తెలిపారు.భారతదేశం శ్రీలంక ,పాకిస్తాన్, బంగ్లాదేశ్ ,నేపాల్ తో సత్సంబంధాలు నేరపడం లేదని ధ్వజమెత్తారు. ఒకవైపు ఇండియా ప్రపంచంలో ఐదో స్థానంలో ఉండి మూడో స్థానానికి వచ్చే అవకాశం ఉన్న ప్రపంచ కుటుంబాల ఆదాయంలో 141 స్థానంలో ,ఆకలి స్థానంలో 111వ స్థానంలో ఉందన్నారు. మహిళల్లో రక్తహీనత 45 శాతం ప్రజలు మనదేశంలోనే ఉన్నారని తెలిపారు. 52 శాతం పిల్లలు తక్కువ బరువు గలవారు భారతదేశంలోనే జన్మిస్తున్నారని. ప్రపంచంలో 40 మంది దగ్గర మూడు శాతం సంపద ఉందన్నారు.దేశంలో 40 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు లేవన్నారు.ధరలు విపరీతంగా పెరిగాయని పప్పు ధాన్యాలపై 54శాతం ధరలు పెరిగాయన్నారు.మాంసపు ధరలు 73శాతం పెరిగాయన్నారు. కూరగాయల ధరలు 48 శాతం పెరిగాయని, విద్య కోసం 78% ఫీజులు పెరిగాయని ,వైద్య ఖర్చులు 74శాతం పెరిగాయన్నారు.20 శాతం మంది దగ్గర 70 శాతం భూమి ఉందన్నారు.40 కోట్ల మందికి భూమిలేదని, కార్మికులకు, రైతులకు వ్యవసాయ కూలీలకు, వత్తిదారులకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం చట్టాలు తెచ్చిందని తెలిపారు .అందుకే సీపీఐ(ఎం) విస్తతవంగా ప్రజా ఉద్యమాలు నిర్మించి పార్టీని విస్తరించి ప్రజల తరఫున పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి,వి పద్మ ,చంద్రకాంత్,మోహన్ ,రాజ్ కుమార్ ,జగన్, వేణుగోపాల్, అనురాధ ,లక్ష్మీదేవి గౌసియా ,ప్రశాంత్, భరత్ ,పాండు ,రాము, హనుమంతు, లక్ష్మయ్య ,తదితరులు పాల్గొన్నారు .

తెలుగు జాతిపిత ఎన్‌టిఆర్ తెలంగాణ జాతిపిత కేసీఆర్

- మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి
విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు తెలుగు జాతిపిత ఎన్టీఆర్ అని, అలాగే తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 101 జయంతి వేడుకలను నిరంజన్ రెడ్డి స్వగృహంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియా కన్వీనర్ నందిమల్ల,అశోక్ మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో సంక్షేమ పథకాలకు నాంధిపలికన నాయకుడు ఎన్‌టీఆర్ అని, వారికి దీటుగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు.పేదప్రజలకు ఆసరా పింఛన్లు,2రూపాయలకు కిలో బియ్యం,రైతులకు సబ్సిడీ కరెంటు,పేదలకు పక్కా గృహాలు,జనతవస్త్రాలు, మహిళలకు సమాన ఆస్తిహక్కు కలిపించిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. వారి మార్గదర్శనం లో కేసీఆర్ రైతు బంధు, రైతు భీమా, రైతు ఋణమాఫీ, మహిళలకు కళ్యాణ లక్ష్మి,కేసీఆర్ కిట్టు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు.ప్రపంచం కొనియాడదగిన మహానాయకుడు ఎన్‌టీఆర్ అని అన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం

- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

నవతెలంగాణ వనపర్తి
గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో డి సి ఆర్ బి విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ఆదివారం గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కె.ఆనంద్ (హెచ్ సీ నం.1918) కుటుంబాన్ని వనపర్తి పట్టణంలో పాత బజార్ పోచమ్మ గుడి దగ్గర ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మంగళవారం సందర్శించి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆనంద్ అంత్యక్రియ ఖర్చులకు 20,000/- రూపాయల నగదును అందజేశారు. పోలీసు సంక్షేమ విభాగం నుంచి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సతీమణి రత్నమాలను ఎస్పీ ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు, డీసీఆర్.బి డిఎస్పి కృష్ణ కిషోర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడో ?

- ప్రజా పలన అస్తవ్యస్తం.. • రిజర్వేషన్లు మారుతాయా ?

నవతెలంగాణ -బాలానగర్
సర్పంచ్ కావాలని ఇష్టంతో కష్టంతో ఎన్నికైన సర్పంచుల పదవీకాలం ముగ్యటంతో మళ్లీ కొత్త సర్పంచులు ఎప్పుడు అవుతారు ఎవరికి తెలియదు సర్పంచులు కష్టపడి ప్రజాప్రతినిధుల అధికారుల ఆదేశానుసారం అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేశారు. నేటి వరకు బిల్లులు రాకపోవడంతో కొంతమంది సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో కేవలం 10 గ్రామపంచాయతీలకు మాత్రమే నిధులు వస్తున్నాయి



పరిశ్రమల నుండి టాక్సు మిగతా గ్రామపంచాయతీలకు సోర్స్ లేకపోవడంతో ఆ సర్పంచులు చేసిన పనులు బిల్లులు రికార్డులు చేయడంతో తీరా ప్రభుత్వం చెక్కులను రిజెక్ట్ చేయటంతో మాజీ సర్పంచులు అయో మయంలో పడ్డారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికలు. అసెంబ్లీ ఎన్నికలు .పార్లమెంట్ ఎన్నికలు ఇలా ఎన్నికల కోడ్లు రావడంతో చెక్కులు, చెల్లుబాటు కాకపోవటంతో మాజీ సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఏదైనా సమస్య అడగాలంటే గ్రామ కార్యదర్శిని సంప్రదించాల్సి వస్తుంది. గ్రామ కార్యదర్శి త్రాగునీరు .విద్యుత్ దీపాలు తప్ప తాను ఏమి చేయలేకపోతున్నారు. గ్రామాలలో చిన్నచిన్న తగాదాలు జరుగుతున్నప్పటికీ ఎవరికి వారే యమునా తీరే అంటూ మాజీ సర్పంచులే పంచాయతీల తీర్పు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గత ప్రభుత్వం పాత సర్పంచులకు 10 సంవత్సరాలు రిజర్వేషన్ ఖరారు చేసింది .ఈ ప్రభుత్వం ఆ రిజర్వేషన్లు మారుస్తుందా యధావిధిగా కొనసాగుతుందా అర్థం కాని పరిస్థితిలో సర్పంచులు చర్చించుకుంటున్నారు.ఈ ప్రభుత్వం ప్రస్తుతం టీజీగా మార్చడంతో అలా రిజర్వేషన్ కూడా మారుస్తారా అనే సంక్లిష్టంలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,జడ్పీటీసీలు .వార్డు సభ్యులు చర్చిస్తున్నారు.

తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ వనపర్తి
తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సురవరం.ప్రతాప్ రెడ్డి వేడుకలు ప్రతాప్ రెడ్డి పార్కులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి (మే 28, 1896 - ఆగస్టు 25, 1953) అని అన్నారు. పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవన్నారు. స్థానిక చరిత్రల గురించి, స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ఒక ప్రత్యక్ష సాక్ష్యమని చెప్పారు. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అన్నారు. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం అన్నారు. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో వారు నిష్ణాతు లన్నారు. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడన్నారు. తెలుగుజాతికి వారు చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కూడా స్థానం పొందిందన్నారు. 1955లోనే ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనకు గాను "కేంద్ర సాహిత్య అకాడమి" అవార్డు గ్రహీత కావడం మనకు గర్వ కారణమన్నారు ప్రతాప్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు సమర్పించిన వారిలో గట్టు యాదవ్,బి. లక్షమయ్య, కురుమూర్తి యాదవ్, వాకిటి .శ్రీధర్, పలుస. రమేష్ గౌడ్, జడ్పిటిసి రఘుపతి రెడ్డి, నంది మల్ల అశోక్ కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు. కృష్ణ, నాగన్న యాదవ్,. కంచె.రవి, రవిప్రకాష్ రెడ్డి, జాత్య నాయక్, గంధం.పరంజ్యోతి, నాగమోని. నాగ మ్మ, మహేశ్వర్ రెడ్డి, స్టార్.రహీమ్, నంది మల్ల. రమేష్, సుర్య వంశం.గిరిసయ్యద్, జమీల్, మహేశ్వర్ రెడ్డి, బలరాం ,స్వరాజ్యం ,చిట్యాల. రాము, యుగంధర్ రెడ్డి,సురేష్ పునగంటి.ఇమ్రాన్, జాణంపేట.శ్రీను, ఇన్వర్టర్.పాషా, ఆరీఫ్,ప్రేమ్ కుమార్, వజ్రాల. సాయిబాబా,వహీద్, చందాపూర్. కురు మూర్తి, గోపాల్ నాయక్,బాబు నాయక్, లోకాజి, మోహన్ యాదవ్,ప్రేమ్ కుమార్, ఖాదర్శా, ఇంతియాజ్ ఆటో యూని యన్ నాయకులు యాదయ్య, అశోక్,గుర్రం.శ్రీను పాల్గొన్నారు.

31న మెగా జాబ్ మేళా

నవతెలంగాణ - వనపర్తి

నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ నెల 31న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. పరావస్తు క్రియేటివ్ ఫౌం డేషన్, రాంకీ ఫౌండేషన్, లాయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (గ్రీన్ ల్యాండ్స్) సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా చేపట్టనున్నట్లు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గద్దె భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలతో పాటు ఇతర పేరొందిన సంస్థలు పాల్గొని వివిధ రకాల ఉద్యోగులను నియమించుకొనున్నట్లు వారు వెల్లడించారు.

10వ తరగతి నుంచి బీటెక్, ఎంబీఏ అర్హత గల నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18-30 సంవత్సరాల వయసు వారు అర్హులన్నారు. జాబ్ మేళాలో 25 సంస్థలు పాల్గొని 2 వేల ఉద్యోగాలను భర్తీ చేసుకుంటాయని వారు తెలిపారు. ఈ జాబ్ మేళా రాణిగంజ్ గుజరాతి హైస్కూల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. వివరాలకు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వెబ్సైట్, ఫేస్బుక్, యూట్యూబ్లలో సంప్రదించాలన్నారు. ఫోన్: 95424 33427లో వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

గ్రూప్-1 అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లాలో జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థు లకు పరీక్ష కేంద్రం విషయంలో లేదా మరేదైనా సందే హాలు నివృతి కోసం కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు. హెల్ప్‌లైన్ నెంబర్ 08545-233525 సేవలు పరీక్ష ముందు రోజు జూన్ 8న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు తిరిగి జూన్ 9న ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థులకు పరీక్ష కేంద్రం వివరాలు లేదా మరేదైనా సందేహాలు నివృతి కోసం అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చనీ తెలిపారు.

రాష్ట్రంలో పది లక్షల ఎకరాలు ప్రజలకు భూమిపంపిణీ చేసిన చరిత్ర ఎర్రజెండా

- సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర నాయకులు మీడియం వెంకటేశ్వర్లు
- ఉండడానికి ఇండ్లు, బట్ట, తినడానికి తిండి, విద్య వైద్యం కల్పించాలి
- వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్
- ముగిసిన సీపీఐ(ఎం) శిక్షణ తరగతులు

నవతెలంగాణ-పాన్‌గల్

తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, ఇట్టి చాకిరి విముక్తి కల్పించాలని, పేద ప్రజలకు అండదండగా నిలబడి 10లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత ఎర్రజెండా ఉందని సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర నాయకులు మీడియం వెంకటేశ్వర్లు అన్నారు. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం రేమద్దులలో 27, 28 తేదీలో సీపీఐ(ఎం) సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 100 సంవత్సరాల నుంచి ప్రజలకు, రైతులు కూలీలు, కార్మికులకు హక్కుల కోసం పోరాడింది పార్టీ ఎర్రజెండా అని గుర్తు చేశారు. 1920లో ప్రజా సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో ప్రజలను ఐక్యత పరుస్తూ హక్కుల కోసం పోరాడిన పార్టీ ఎర్రజెండ అని గుర్తు చేశారు. ప్రజా సంఘాలను ఐక్యత పరిచి పార్టీ నిర్మాణం కోసం పని చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని ఎండబెట్ట డానికి పోరాటం చేయాలన్నారు. ప్రజాసంఘాలను ఐక్యత పరిచి పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలని వారు పిలుపుని చ్చారు. అనంతరం సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ మాట్లాడుతూ పేద ప్రజలకు కనీస





అవసరాలు నోచుకోలేని స్థితిలో పేద ప్రజలు ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.బాల్య నాయక్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, ఎం.వెంకటయ్య, ఎస్.వెంకటయ్య, భాస్కర్, నిరంజన్, కోదండ రాములు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ - వీపనగండ్ల

సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా, చికెన్ గునియా, డెంగు, మెదడు వ్యాపు, ఫైలేరి యా, వ్యాధులు సంభవిస్తాయన్నారు. కలుషిత నీటి ద్వారా వాంతులు, విరేచనాలు, పసిరికలు, డయేరియా ప్రభలే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో వాటర్ ట్యాంకులు క్లీనింగ్, తాగునీటి పైప్‌లైన్ లీకేజీలు సరి చేయడం, మురికి నీటి గుంతలు, నిలువ నీటి గుంతలు గుర్తించి వాటిలో ఆయిల్ బాల్స్ వేసి లార్వాలను నిరోధించాలన్నారు. నెలవారి టార్గెట్లను, రిపోర్టులను పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశాలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ సూపర్వైజర్ వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీలు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో మంగళవారం వివిధ విత్తన షాపులను ఏడిఏ దామోదర్, మండల వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్ తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పట్టణంలోని మన గ్రోమోర్ సెంటర్, మహేశ్వరి ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవ కేంద్రం, జయలక్ష్మి ట్రేడర్స్, సంకల్ప్ రిటైల్ స్టోర్, వినాయక ట్రేడర్స్, శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్‌లను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా షాపులోని విత్తన నిల్వలను స్టాక్ రిజిస్టర్‌లను బిల్లు బుక్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు రైతులకు తప్పనిసరిగా విత్తన బిల్లులు ఇవ్వాలన్నారు. కల్తీ విత్తనాలు అమ్మిన ఎడల లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏడిఏ దామోదర్, మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు మచ్చలేని నాయకుడు

- ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకటి వెంకటేష్



నవతెలంగాణ-వీపనగండ్ల

మంత్రి జూపల్లి కృష్ణా రావు మచ్చలేని నాయకుడని ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ అన్నారు. చిన్నంబావి మండలం లో శ్రీధర్ రెడ్డి హత్య గురించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు హత్య చేయించారని, వారి అనుచరులే చేశారని మంత్రిపై నింద మోపడం దారుణమన్నారు. నిందలు వేసే ముందు ఆ నాయకుడి వ్యక్తిగత జీవితం గానీ, రాజకీయ జీవితం గానీ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొల్లాపూర్ లో ప్రజల చేత తిరస్కరించబడి ఓడిపోయిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రాజకీయ జీవితమే ఒక అబద్ధమని ప్రజలను మోసం చేసి, గెలిచిన పార్టీని మోసం చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నానని అబద్ధం చెప్పి తను మాత్రం కోట్ల రూపాయలు సంపాదించుకున్నా డని ఆరోపించారు. అలాంటి వ్యక్తి మాటలు విని కేటీఆర్, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఈ ప్రాంతానికి వచ్చి మచ్చలేని నాయకుడు మంత్రి జూపల్లి కృష్ణారావు మీద నిందలు వేయడం దారుణమన్నారు. మీ మాయ మాటలు ప్రజలు నమ్మరు. ప్రజలు మిమ్మల్ని ఫామ్ హౌస్‌కు మాత్రమే పరిమితం చేశార న్నారు. అయినా మీరు మారడం లేదని శ్రీధర్ రెడ్డి హత్యకు సంబంధించిన నిందితులను కఠినంగా శిక్షించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగిందన్నారు. కాబట్టి మీరు చౌక బారు రాజకీయాలు చేస్తూ పబ్బం గడపడం తప్ప, తెలంగాణ ప్రజలు ఈ ప్రాంతంలో మిమ్మల్ని తిరగనియ్యరని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి వేడుకలు

నవతెలంగాణ-వనపర్తి



జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్స్ సోషల్ మీడియా కన్వీనర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి సురవరం ప్రతాప్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ సురవరం ప్రతాప్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి మొట్ట మొదటి ఎమ్మెల్యేగా సేవలు అందించారన్నారు. తెలంగాణ రాజకీయ సాంఘిక చైతన్యానికి మారుపేరుగా నిలిచి రచయితగా హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ్యునిగా, గోలకొండ పత్రిక వ్యవస్థాపకునిగా ఈ ప్రాంతానికి విశిష్ట సేవలు అందించారని చెప్పారు. ఆయన జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. వనపర్తి నియోజకవర్గానికి ఎన్నో కార్యక్రమాలు చేశాడన్నారు. వనపర్తి అభివృద్ధికి పాటు పడ్డాడని ఆయన ఆశలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్, జయసుధ, మధు గౌడ్, నక్క రాములు, నందిమల్ల శ్యామ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి.వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, రాజసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ అమ్మడి రమేష్, ఏఆర్.గౌడ్, ప్రసాద్, రాంబాబు, చుక్క రాజు, డాక్టర్ లతీఫ్, అఖిల్, రఘు యాదవ్, ప్రతాప్ రెడ్డి, ఆదిత్య ప్రసాద్, రవి, చిరంజీవి, రాజు, షకీల్, మహమూద్, వెంకటేష్, కొరటి నరేష్, అస్లం, తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకులు రామస్వామికి నివాళి అర్పించిన

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్



నవతెలంగాణ - పానగల్

దళిత సంఘం నాయకులు సర్పంచ్ భర్త రామస్వామి అకస్మాత్తంగా గుండె పోటుతో మరణించడం తీరని నోటన్నారు. మరణం వార్త తెలిసిన వెంటనే మల్లాయపల్లి గ్రామాన్ని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సందర్శించి మృతుని కుటుంబాన్ని ప్రగడల సానుభూతి తెలియజేస్తూ దళిత నాయకుడు రామస్వామికి గిరిజన సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ మాట్లాడుతూ దళితుల కోసం రాజులేని పోరాటం చేస్తూ మల్లయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త రామస్వామి ఐదు సంవత్సరాలు కాలంలో గ్రామ ప్రజల పరిపాలన విజయవంతంగా చేశారు. రామస్వామి చేసిన సేవలను గుర్తించి జిల్లాస్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తించి అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. వారు గుర్తు చేశారు రామస్వామి మృతి చెందడం దళితులకు సామాజిక వర్గాలకు తీరని నోటు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు శంకర్ నాయక్, బాబు, స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సవరమ్మ దేవి ఉత్సవం



నవతెలంగాణ -అమరచింత

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో వెలసిన సవరమ్మ దేవి ఉత్సవాన్ని మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ప్రతి ఏటా సవరమ్మ దేవి ఉత్సవాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు సత్య రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సవరమ్మ దేవికి భక్తులు తమ తమ మొక్కుబడులను చెల్లించుకొని పూజలను చేశారు. పట్టణంలో జరిగే సవరమ్మ దేవి ఉత్సవానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై ఆలయంలో దేవికి పూజలను చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా టీపీసీసీ కల్లుగీత సెల్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేజీ.మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, రహమతుల్లా, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు కేంద్రాలకు అనుమతులు తీసుకోవాలి

- అడిషనల్ డీఎంహెచ్ఓ



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో మంగళవారం వనపర్తి జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ శ్రీనివా సులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అనుమ తులు కాలపరిమితి దాటిన హోమియోపతి కేంద్రాలను సీజ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ వైద్యులు ఎంబీబీఎస్ డాక్టర్లుగా చలామణి అవుతున్న ట్లు సమాచారం రావడంతో ఇటి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని ఆయన తెలిపారు. పరిశీలనలో అక్కడక్కడ కొన్ని కేంద్రాలకు కాల పరిమితి దాటిపోయిందన్నారు. వాటిని తిరిగి పునరుద్ధరణ చేసుకోవాలని తెలిపారు. అర్హత గల డాక్టర్లకి అనుమతి ఇస్తున్నామని, కొంతమంది ఇతరులు వచ్చి వైద్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయన్నారు. వాటిపై ఆకస్మిక తనిఖీలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి తనిఖీలో దాదాపు వైద్యం వచ్చిన వారే ఉన్నారన్నారు. కొందరు బీఏఎంఎస్ వారు కూడా ఉన్నారన్నారు. వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆయుర్వేదిక్, యూనాని, హోమియోపతి, హలోపతి, మొదలగు వారు డీఎంహెచ్ఓ పరిధిలో ఉంటాయన్నారు. కావున అనుమతికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. నీతి, నిజాయిగానే పరిశీలించి ఇస్తారని పేర్కొన్నారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్లు ఎంబీబీఎస్ డాక్టర్లుగా చలామణి అవుతున్నట్లు వాట్సాప్, మీడియా గ్రూపులలో వస్తుందన్నారు. అదే విధంగా ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న వారు కూడా ప్రైవేటులో సేవలు అందిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. వారికి కూడా నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని లేనిచో అంతకుమించి వైద్యం చేసినట్లయితే, ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. కాబట్టి తప్పకుండా అధికారుల సూచనలు పాటించాలని ఆయన కోరారు. చికిత్స కేంద్రం అనుమతులు విషయంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై కలెక్టర్‌కు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి



నవతెలంగాణ-పెబ్బేరు

సీనియర్ ఎన్టీఆర్ 101వ జయంతి ఉత్సవాలను పెబ్బే రు ఉమ్మడి మండల కేంద్రంలో ఘనంగా టిడిపి నాయ కులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం తెలంగాణ తెలుగు దేశం పార్టీ ఉమ్మడి మండలం పెబ్బేరు తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్న నందమూరి తారక రామరావు 101వ జయంతి కార్యక్రమాలు పార్టీ కార్యాల యంలో నందమూరి అభిమానుల, కార్యకర్తల మధ్య ఘనం గా నిర్వహించారు. అందరివాడు ఆ యుగపురుషుడు అన్న నందమూరి రామరావు శత జయంతి ఉత్సవాల సందర్భం గా రాష్ట్ర నాయకుడు సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షుడు సితార వెంకటేశ్వర్లు విజ్ఞప్తి మేరకు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వారి పెళ్లి రోజును పురస్కరించుకుని అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని సితార వెంకటేశ్వర్లుకి అందించారు. జయంతి సందర్భంగా అట్టి విగ్రహానికి పూలమాలలు వేసి అభిమానులు, పార్టీ కార్యకర్తలు అన్న జయంతిని కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన సితార వెంక టేశ్వర్లు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లో ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిన మన అందరివాడు అన్న ఎన్టీఆర్ అని కొనియా డారు. ఈ కార్యక్రమాలు ఇంత ఘనంగా నిర్వహించడానికి సహకరించిన విగ్రహ దాత రావుల చంద్రశేఖర్ రెడ్డికి, తెలంగాణ తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, నందమూరి అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అన్న వీరాభిమాని టీడీపీ గౌస్, హోటల్ బలరామ్ చేతులమీదుగా ఆవిష్కరిం చారు. స్వీట్స్, పండ్లు పంచుకోని జయంతి శుభాకాంక్షలు ఒకరికి ఒకరు తెలుపుకున్నారు. కార్యక్రమాలో నందమూరి అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, రాజశేఖర్, గోల్డ్ బాలస్వామి, వాకిట బాలరాజు, ఎల్లగౌడ్, మాధవరెడ్డి, సంతోష్, సుధాకర్, టక్కు రాములు, శ్రీహరి, హేమవర్ధన్, ఈశ్వరయ్య, విశ్వనాథ్, రమేష్ పాల్గొన్నారు.

'నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి'



నవతెలంగాణ-ఆత్మకూరు

మండల పరిధిలోని రేచింతల, వీరరాఘవపురం, గుంట్టిపల్లి, వివిధ గ్రామాలలో మంగళవారం రైతులకు విత్తనా కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు లు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు నకిలీ విత్తనాలు కొని మోస పోవద్దని, ప్రభుత్వ లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనాలని చెప్పారు. వ్యవసాయ శాఖతో గుర్తింపు పొందిన కొనుగోలు చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని, తప్పనిసరిగా రసీదు పొందాలని, పంటకాలం పూర్తయ్యే నాటికి రైతులు రసీదులు భద్రపరు చుకోవాలని తెలిపారు. అదేవిధంగా విత్తన సంచులు సరిగా ఉందో లేదో చూసుకోవాలని, రసీదు మీద విత్తన కంపెనీ పేరు, విత్త నరకం, బ్యాచ్ నెంబరు, నాణ్యత ప్రమాణాలు సరిచూసుకోవాలన్నారు. లూజుగా ఉన్న సంచులు కొనుగోలు చేయవద్దని సూచించారు. రాఘ వేంద్ర, వెంకటన్న వీరరాఘవపురంలో నరేష్, కొండన్న, గుంటీపల్లి, వివిధ గ్రామాల రైతులు, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు, సింధుజ, శివకుమార్, కే.మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : రైతులు విత్తనాలను కొనేటప్పుడు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్‌మున్నా తెలిపారు. మదనాపురం మండల పరిధిలోని శంకరమ్మపేట గ్రామ రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించి వర్షాకాల పంటలపై తీసుకునే నియమాలపై అవగాహన కల్పించారు. లూజుగా ఉన్న సంచులలోని విత్తనాలను కొనుగోలు చేయొద్దన్నారు. ఏ దుకాణం నుంచి విత్తనాలను కొంటారో రసీదును తీసుకో వాలని, విత్తన ప్యాకెట్, బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల దగ్గరనే కొనుగోలు చేయాలన్నారు. అధిక దిగుబడి వచ్చే మంచి పేరుగల విత్తనాలను ఎంచుకోవాలని, పత్తి, వరి పంటలపై తీసుకునే జాగ్రత్తలపై వివరించారు. రైతుల ఆశలను అదునుగా చేసుకొని గ్రామాలలో తిరుగుతూ ఎలాంటి లైసెన్స్ లేకుండా బిల్లులు ఇవ్వకుండా విత్తనాలను అమ్మాలని చూస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. అలాంటి వారు రైతులను సంప్రదిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిదంగా దుప్పల్లి గ్రామం లో వ్యవసాయ అధికారిణి స్పందన గ్రామ రైతులతో సమావేశమై పంటలపై తీసుకునే జాగ్రత్తల పట్ల వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీజీటీ లొకేషన్ గ్రూపులో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీలు దరఖాస్తులు చేసుకోవాలని డైసీ కళాశాల ప్రిన్సిపాల్ సునాలని మంగళవారం తెలిపారు. ప్రవేశానికి ఈనెల 31లోగా ఆన్‌లైన్‌లో రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. గురుకులాలలో నాణ్యతతో కూడిన విద్య పోషక విలువలు కలిగిన భోజనం, బ్రేక్ ఫాస్ట్, స్నాక్స్, ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్ మూడు జతల యూనిఫాం అందిస్తారని, ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

వికలాంగులకు జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కందనూలు



జిల్లాలో వికలాంగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రత్యేక జాబ్ మేళాలు వికలాంగుల సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని మంగళవారం ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్ కోరారు. జిల్లాలో వివిధ విద్యార్హతలు కలిగిన వందల మంది వికలాంగులు నిరు ద్యోగులుగా ఉంటూ వయసు పెరిగిపోతూ ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో రోస్టర్ పాయింట్లు ఎక్కువగా ఉండటం వల్ల శారీరక వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రోస్టర్ పాయింట్లను తగ్గించాలని కోరారు. అందుకు సర్వీస్ నిబంధనల్లో మార్పులు చేయాలని కోరారు. అందుకు చాలా సమయం పడుతుందని, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో వికలాంగులకు ఉద్యోగాలు చేసే వయసు దాటిపోతుందన్నారు. అందువల్ల ప్రైవేట్ రంగంలో నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థలు ఉన్నాయని, వాటి సహకారంతో జిల్లా వికలాంగుల శాఖ ప్రత్యేక జాబ్ మేళా శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అందువల్ల వికలాంగుల్లో నిరుద్యోగితా శాతం కొంతమేరకు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. గతంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వికలాంగులకు ప్రత్యేక జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసే వారినీ, కొత్త జిల్లా ఏర్పడ్డాక అలాంటి కార్యక్రమాలు జరగడంలేదన్నారు. వెంటనే మళ్ళీ ప్రత్యేక జాబ్ మేళాలు, వికలాంగులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు.

నకిలీ విత్తనాలపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఏఈఓ మంజుల



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం దేవదారికుంట గ్రామంలో వానాకాలం సీజన్‌లో పండించే పంటల విషయంలో నకిలీ విత్తనాలపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని దేవదారికుంట గ్రామ ఎఇవో మంజుల సూచించారు. మంగళవారం గ్రామంలో రైతులతో మాట్లాడుతూ.. పండించే పంటలు పత్తి, మొక్క జొన్న పలు రకాల విత్తనాలపై రైతులు నకిలీ విత్తనాలు తీసుకోకుండా జాగ్రత్తలు పడాలని విత్తనాలు కొనే సమయంలో రశీద్ తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాహుప్, రైతులు రతన్ సింగ్, వి.బాలు, పుల్లు, సేవ్యి, పంతుల, రవిందర్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి : ఏడీ

- నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-ఊరుకొండ

ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు విత్తనాల విక్రయాలలో నమిత ప్రమాణాలు పాటించాలని ఏడీ ఆర్.రవి అన్నారు. మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఊరుకొండ మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని ఏవో శోభారాణి ఆధ్వర్యంలో ఏడీ.రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో శోభారాణి, ఫర్టిలైజర్ దుకాణదారులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా నోడల్ అధికారి

నవతెలంగాణ-తిమ్మాజిపేట



తిమ్మాజిపేట మండల కేంద్రంలో వున్నా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-2025 సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్, జిల్లా నోడల్ అధికారి జి.వెంకటరమణ మంగళవారం తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు కళాశాలలో చేరేందుకు అర్హులని దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. జూన్ ఒకటి నుంచి కళాశాలలో తరగతులు ప్రారంభం అవుతాయి. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, సంబంధించి గ్రూప్‌లు ఉన్నాయని, విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందుతాయని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కాలేజీలో చేరాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కళాశాలకు చెందిన అధ్యాపక బృందం మారేపల్లి, చేగుంట, గోరిట, తిమ్మాజిపేట గ్రామాలలో తిరిగి పదో తరగతి పాస్ అయిన విద్యార్థులకు దగ్గరికి వెళ్లి అవగాహన కల్పించారు. ప్రభుత్వం కళాశాలలో చేరితే ఎలాంటి ఫీజు లేకుండా ప్రవేశం ఉంటుందని విశాలమైన తరగతులు ఉన్నాయని అనుభవ ఆజ్ఞులైన అధ్యాపకులచే బోధన ఉంటుందని విద్యార్థులకు వివరించారు. అలాగే మంచినీటి సౌకర్యం ఆర్వో ప్లాంట్ ఉన్నాయి. సైన్స్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో సైన్స్ ప్రయోగశాలలో ఉన్నాయి. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపించి వెనకబడిన విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు మెటీరియల్స్ ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులకు స్కాలర్షిప్, ఉచిత బస్ సౌకర్యం ఉంటుందని ముఖ్యంగా విద్యార్థులకు ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇస్తున్నట్లు విద్యార్థులకు అధ్యాపకులు తెలిపారు. మారేపల్లి గ్రామంలో వెంకన్న, చేగుంట గ్రామంలో తులసి, గోరిట గ్రామంలో జయలక్ష్మి తిమ్మాజిపేట గ్రామంలో శోభారాణి, విజయలక్ష్మి, కవిత అనూహ్య పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.



రైతులకు అందని జీలుగ విత్తనాలు

- కొన్ని గ్రామాలకే పరిమితం చేసిన అధికారులు
- రైతులందరికీ సబ్సీడీ విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఉప్పునుంతల

వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ విత్తనాలు సోమవారం మండల కేంద్రంలో రైతు వేదికలో అందించిన జీలుగ విత్తనాలు లూటీ అయ్యాయని కొన్ని గ్రామాల రైతులు విమర్శించారు. అధికారులు అనుకూలంగా ఉన్న కొందరి రైతులకు పరిమితం చేస్తూ 10 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అన్ని గ్రామాలకు సమాచారం లేకుండా కేవలం కొరటికల్, ఉప్పునుంతల, ఉప్పరిపల్లి, పెద్దాపూర్, జప్తి సదగోడు గ్రామాలకు అదికూడా కొందరి రైతులకే సమాచారం అందించి పంపిణీ చెయ్యటం సరికాదటున్నారు రైతులు. 7 క్లస్టర్స్‌కు అందాల్సిన సమాచారం కేవలం 4 క్లస్టర్లకు మాత్రమే అందించి మిగతా క్లస్టర్స్ గ్రామాల రైతులకు అన్యాయం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పునుంతల మండలానికి సబ్సిడీపై ఏ విత్తనాలొచ్చిన వ్యవసాయ శాఖ అధికారులకు అనుకూలంగా ఉన్న రైతులకు మాత్రమే సమాచారం అందించి మిగతా రైతులకు సమాచారం అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కొందరు రైతులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని అన్ని క్లస్టర్లకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ఎవరికి..?

- మంత్రి జూపల్లి నిర్ణయానికే కౌన్సిలర్లు కట్టుబడి ఉంటారా..?
- ఈనెల మే 31 వరకు వేచి చూడాల్సిందే



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణం నగర పంచాయతీగా ఆగస్టు 24, 2011లో ఏర్పడింది. అయితే అనివార్యంగా కోర్టు కేసులు ఉండడంవల్ల చైర్ పర్సన్ ఎన్నిక జరగలేదు. ఆ తర్వాత మార్చి 23, 2018లో మున్సిపాలిటీగా ఏర్పడింది. అయితే 2020 సంవత్సరంలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. అప్పుడున్న అధికార పార్టీ బీఆర్‌ఎస్ చైర్ పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. అయితే బీఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలిచిన 20వ వార్డ్ కౌన్సిలర్ బీసీ మహిళ కావడంతో అదేవిధంగా ఇక్కడ బీసీ మహిళ రిజర్వేషన్ ఉండడంతో స్థానిక బీసీ మహిళా కౌన్సిలర్లు ఎంతమంది పోటీపడిన చివరకు 'స్థానికేతర' బీసీ మహిళ అయిన రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర ఆచారి చైర్ పర్సన్ పీఠాన్ని దక్కించుకున్నారు. అయితే ఏప్రిల్ 16న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన చైర్ పర్సన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర ఆచారిపై అవిశ్వాసం పెట్టి తొలగించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఈనెల 31న జరిగే మున్సిపల్ ఎన్నికలో చైర్ పర్సన్ పీఠం దక్కించుకునే వాళ్లు స్థానికులా..? స్థానికేతరులా..? అనే చర్చలు మున్సిపాలిటీ పరిధిలో ఊపందుకున్నాయి. అయితే ఇప్పుడున్న అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లలో స్థానికులే ఎక్కువమంది ఉన్నారు. స్థానికేతర్లు కూడా ఒకరున్నారు. ఇదిలా ఉండగా స్థానిక అధికార పార్టీ కౌన్సిలర్లు ఏది ఏమైనా చైర్ పర్సన్ పీఠాన్ని స్థానికులమే దక్కించుకోవాలన్న ధీమాతో స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావుతో పావులు కదుపుతున్నట్లు సమాచారం. అయితే స్థానికేతర మహిళా కౌన్సిలర్ కూడా స్థానిక మంత్రితో చర్చలు జరుపుతు న్నట్లు సమాచారం. చివరకు ఏది ఏమైనా కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం స్థానికులే దక్కించుకునేందుకు స్థానిక కౌన్సిలర్లు అందరూ ఒకటయ్యే అవకాశం కూడా లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అంచనా.

కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం లోక్ సభ ఎన్నికల కౌంటింగ్‌పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై నిర్వహించిన వీడియోలో సమీక్షించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నోడల్ అధికారులు పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ లోక్ సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు కౌంటింగ్‌కి తీసుకొన్న చర్యలను గురించి వివరించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపును ఎన్నికల సంఘం మార్గద ర్శకాలకు అనుగుణంగా పగడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. నాగర్‌కర్నూల్ లోక సభ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, అలంపూర్, గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో పలువురు అభ్యర్థుల సమక్షంలో సీల్ వేసి పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని, కౌంటింగ్‌ను పారదర్శకంగా, సీసీటీవీ కెమెరాలు, కేంద్ర బలగాలు పహారాల ముందు కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

శ్రీనిధి రుణాలతో జీవనోపాదులు మెరుగు

- రీజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్

నవతెలంగాణ-తెలకపల్లి

శ్రీనిధి రుణాలతో మహిళా సంఘాలలో ఉన్న కుటుంబాల జీవనోపాదులు మెరుగై ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారని రీజనల్ మేనేజర్ మహేంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంయందు శ్రీనిధి రుణాలపై అవగాహన సెర్ప్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం 2024-25 సంవత్సరానికి సంబంధించిన 4 కోట్ల 60 లక్షలు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 1 కోటి 10 లక్షల రుణాలు ఇప్పించామన్నారు 20 లక్షల రుణాలు ట్యాబ్ సహాయంతో ఐరిస్ ద్వారా కంటి పాపతో రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇతర బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే రుణాల మంజూరు శ్రీనిధిలో నూటికి వడ్డీ 92 పైసలు ఉంటుందని, వాయిదాల ప్రకారం 60 నెలలలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం వెంకటేష్ ఫైనాన్స్, శ్రీనిధి మేనేజర్ నాగరాజు, ఏపీఎం నిరంజన్, అనిల్, సీసీ నిరంజన్, వీఓఏ అరుంధతి, రాము, గట్టు రాయిపాకల రాకొండ, తెలకపల్లి, గ్రామ సంఘాలలోని స్వయం సహాయక సంఘాల లీడర్లు స్వరూప, తార, మహిళా సంఘా లు ఉమా, సరస్వతి, ఝాన్సీ, ఎల్లమ్మ మహిళా సంఘాలు సభ్యులు మానస, శివలీల, అంజనమ్మ, అనసూయ, ఉషమ్మ, పల్లవి, పార్వతమ్మ పాల్గొన్నారు.



నూతన మత్స్య శాఖ సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి

- లైసెన్స్ హోల్డర్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు జి. డబ్బ గోవిందు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామంలో మంగళవారం లైసెన్స్ హోల్డర్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు జి.డబ్బా గోవిందు ఆధ్వర్యంలో మత్యశాఖ సంఘాల అభివృద్ధి, మత్స్య సంపదపై మత్యకారుల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా కోపరేటివ్ సొసైటీ ఎడ్యుకే షన్ ఆఫీసర్ ఎల్లారెడ్డి, డిస్టిక్ ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ వాకిటి ఆంజనేయులు ముఖ్య అతి థులుగా పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రతి ఒక్క గ్రామంలో నూతన మత్యకారుల సంఘాలు ఏర్పరచుకోవాలని వారన్నారు. ప్రతి ఒక్క మత్స్యకారునికి తప్పనిసరిగా లైసెన్సులు ఉండాలని, అందరూ లైసెన్స్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన మత్యకారులకు సూచించారు. యాక్సిడెంట్ కార్డులను అందరు తప్పనిసరిగా తీసుకోవాలని వారు సమావేశంలో పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా పరిణామం చోటుచేసుకున్న వారి యొక్క కుటుంబాలకు ఈ యాక్సిడెంట్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మత్స్య కారులు వెంకట నరసింహ, కొట్టం కురుమయ్య కొత్త కృష్ణయ్య, గడ్డి గోపుల పెద్ద వెంకటస్వామి, బోయ కృష్ణయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యుయేషన్ తప్పులపై విచారణ జరపాలి

- ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్



నవతెలంగాణ-కందనూలు

ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా విచిత్రంగా ఉందని విద్యార్థులు తమకు ఏ సబ్జెక్ట్‌లో ఎన్ని మార్కులు వస్తాయో ముందే పరీక్ష రాశాక ఊహించుకుంటారని, ఫలితాలు అనంతరం మార్కులు చూసి షాక్‌కి గురయ్యారని రివాల్యుయేషన్, రీకౌంటింగ్‌తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యువేషన్ చేసిన వారి తప్పులు బయటపడ్డాయని, పేపర్ వాల్యుయేషన్‌లో ఇష్టానుసారంగా పేపర్లు దిద్దారని వచ్చిన మార్కులు ఒకటైతే ఆన్‌లైన్‌లో ఇంకో రకంగా మార్కులు వేశారని, ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యువేశన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని, పేపర్ వాల్యుయేషన్‌ను ప్రైవేట్ కళాశాల, ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు చేస్తారని ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్హత లేని వారు పనిచేయడం వారిని వాల్యుయేషన్‌కి కళాశాల యాజమాన్యాలు పంపియాడం, దీనితో వారు ఇష్టానుసారంగా వాల్యువేషన్ చేసి మార్కులు వేశారని ఇంటర్మీడి యట్ విద్య విద్యార్థులకు ఇంటర్మీడియట్ మార్కుల శాతం ఉన్నత చదువులో చాలా కీలకమని, అలాంటి ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్‌లో తప్పులు దొరలడం విద్యార్థుల విద్య భవిష్యత్తుకి నష్టం చేకూరుస్తుందని, సప్ల మెంటు పరీక్షల తేదీని పొడిగించి రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఏదైనా మాత్రం పొడిగించలేదని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులు రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఫీజులు కట్టే పరిస్థితి లేదని వారు చాలావరకు కట్టలేకుండా పోయారని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు. వేలాది సంఖ్యలో విద్యార్థులు ప్రశ్నాపత్రల తప్పుడు వాల్యుయేషన్ వల్ల ఇబ్బందులు పడుతున్న ఇంటర్ బోర్డు ఇప్పటివరకు విద్యార్థులకు ఒక స్పష్టమైన భరోసా ఇవ్వలేదని తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులందరికీ వెంటనే ఇంటర్ బోర్డు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.



నీటి సంపులో పడి ఇద్దరు చిన్నారులు మృతి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. చేతులు కడుక్కోవడానికి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన మంగళవారం బిజినేపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో దర్గా మహబూబ్ అలీ దర్గా దగ్గర కందూరు చేయడానికి వెళ్లి భోజనాలు ముగించుకుని పక్కనే ఉన్న వ్యవసాయ పొలంలో నీటి సంపులో చేతులు కడుక్కోవడానికి వెళ్లిన ముగ్గురు చిన్నారులు సంపులో పడ్డారు. అందులో ఫూర్ఖాన్(12) మహమ్మద్(10) ఇద్దరూ మృతి చెందినారు నీటి గుంటలో పడిన చిన్నారులను తల్లిదండ్రులు గమనించి ముగ్గురిలో ఒకరిని కాపాడారు. వీరి స్వగ్రామం బిజినపల్లి కాగా చాలా ఏళ్ల క్రితం జడ్చర్లలో స్థిరపడ్డారు. ఇద్దరు చిన్నారులు మృతిచెందిన ఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాకి గురై కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు.

స్నేహ బంధం అపురూపమైనది

- అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-తెలకపల్లి

అన్ని బంధాల కన్నా స్నేహబంధం అపురూపమైనది స్థిరమైనది అని ప్రభుత్వ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998-1999 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడుతూ స్నేహబంధం ఎంతో విలువైందన్నారు. తమతో పాటు చదివిన పేద స్నేహితులకు సహాయం చేసి ఆదుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యా బోధనలు చేసిన గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎస్.మోషన్న, బి.బక్కయ్య, కాసిం, దామోదర్ రెడ్డి, డి.రాములు, గోవర్ధన్ రెడ్డి, పీఈటి బాలకృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మ పురస్కారల కోరకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-కందనూలు



సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసిన వ్యక్తుల నుండి పద్మ పురస్కారల కోసం జిల్లా యువజన, క్రీడల శాఖ, నాగర్ కర్నూల్ జిల్లా వారు నామినేషన్‌లను ఆహ్వానించారు. సంబంధిత రంగంలో అనగా **Art, Liteac ture & Education & Sports, Medicine, Social Work, Science and Enginee ring, Public affairs, Civil Services, Trade & Industry, etc.,** వారు చేసిన కృషిని, సాధించిన లక్ష్యాల గురించి 800ల పదాలు **https://padmaawards.gov.in** 555 సమర్పించాలని, ఆ దరఖాస్తులను సంబంధింత ధృవపత్రాలతో 4 సెట్లను జూన్ 1, 2024 తేదిలోగా జిల్లా యువజన, క్రీడల శాఖ, రూమ్ నెం.జీ-1, జిల్లా కలెక్టర్ కార్యాలయం, నాగర్‌కర్నూల్ జిల్లా నందు అందజేయలని కోరడమైనది. ఇతర పూర్తి వివరాలకు **https://padmaawards.gov.in** వెబ్‌సైటు ను సందర్శించగలరు.

కాంగ్రెస్ కార్యాలయంలో సురవరం జయంతి

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మహనీయుని జయంతి వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు గంగు మాధవ రెడ్డి, ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



జూన్ 7 వరకు ప్రజావాణి రద్దు



- కలెక్టర్ కోయ శ్రీహర్ష

నవ తెలంగాణ - నారాయణపేట

జూన్ 2 వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు, జూన్ 4వ తేదీన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉన్నందున జిల్లా అధికారులు, సిబ్బంది మహబూబ్ నగర్‌లో స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉండడంతో జూన్ 7వ తేదీ వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఎవరు కూడా సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని సూచించారు. పై విషయాలను ప్రజలు గమనించి కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులు పడవద్దని కోరారు. ఎన్నికల లెక్కింపు పూర్తయ్యాక ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించుకోవచ్చని తెలిపారు.

టిమ్ములో సర్వర్ ప్రాబ్లంతో.. నిలిచిన బస్సులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల ఆర్టీసీ బస్టాండులో తెల్లవారుజామున టిమ్ములో సర్వర్ ప్రాబ్లం రావడంతో బస్సులు ఎక్కడివి అక్కడి నిలిచి పోయాయి. తెల్లవారుజామున బయలు దేరాల్సిన బస్సులు బయలుదేరకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. విద్యార్థులు. టికెట్లు ఇచ్చే మిషన్ల ప్రాబ్లం కాంఇంగానే బస్సులు నిలిచిపోయినట్లు కండక్టర్లు కొందరు తెలిపారు. సమస్యను త్వరగా పరిష్కరించి బస్సులు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరారు. టిమ్ముళ్ళు ఏర్పడ్డ ప్రాబ్లంని పూర్తి చేసి బస్సులను యధావిధిగా నడిచేలా అధికారులు చర్యలు చేపట్టారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ శ్రీదేవి



నవ తెలంగాణ - నారాయణపేట

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్ ఐ శ్రీ దేవి అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్‌లో షీ టీం పోలీసులు ప్రయాణికులకు, మహిళలకు షీ టీం, సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు బస్సులలో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం బస్సులలో రద్దీ ఎక్కువగా ఉండటంతో చాలా దొంగతనాలు జరుగుతున్నాయని, పిక్ ప్యాకెటింగ్, చైన్ స్నాచింగ్ జరుగుతు న్నాయని, దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ విలువైన బంగారు వస్తువులు, బ్యాగులు, పర్సులు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. కొత్తగా పరిచయమైన వ్యక్తులు ఎలాంటి తినుబండారాలు ఇచ్చిన తీసుకోరాదని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా మహిళలను వేధించినట్లయితే జిల్లా షీ టీమ్ పోలీసులకు 8712670398 కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, మహిళలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలి

- మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి



నవతెలంగాణ - ఉండవల్లి

వర్షాలు కురవడంతో మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలని మానవపాడు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ మానపాడు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులను పరిశీలించి నర్సరీలోనూ మొక్కలు జర్మనేషన్ పూర్తిస్థాయిలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు గిట్టుబాటు కూలి పడే విధంగా కొలతలు ఏర్పాటు చేసి పనులు చేపట్టాలని టెక్నికల్ సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ పరిసరాలు పరిశుభ్రత మురికి నీళ్ల నిలువ లేకుండా తదితర చర్యలు తీసుకోవాలన్నారు. జల్లాపురం అమరవాయి గ్రామాల్లోని ఉపాధి పనులను నర్సరీలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఓ విజయ నాయక్. టెక్నికల్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగా విత్తనాలు

మల్దకల్ : వానాకాలం 2024-25 గాను పచ్చిరొట్ట పంట అయిన జీలుగ విత్తనాలు 60శాతం సబ్సిడీపై 100 సంచులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి సింగిల్ విండో సొసైటీ మల్దకల్‌లో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 30 కేజీల బస్తా ధర రూ.2790/-గాను సబ్సిడీ రూ.1674/- పోనూ రైతులు చెల్లించవలసిన ధర రూ.1116/లు అని పేర్కొన్నారు. వరి (ఆర్ఎస్ఆర్) 15048 రకం 25 కేజీల బస్తా ధర .1094/-రూపాయలు వంద సంచులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అవసరమైన రైతులు పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.

నైపుణ్యాలే సమాజాభివృద్ధికి నాంది

- పూర్వ ఉపాధ్యా యులు ఆంజ నేయులు, కిష్టప్ప



నవతెలంగాణ - కోస్గి

వ్యక్తుల్లో దాగివున్న నైపుణ్యాలే నవ సమాజ నిర్మాణానికి నాంది పలుకుతాయని పూర్వ ఉపాధ్యా యులు ఆంజ నేయులు, కిష్టప్ప అన్నారు. మంగళవారం మున్సిపా లిటీ కేంద్రంలోని ఏ బీ కే మినీ ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రజ్ఞ టుటోరియల్ 1997- 98 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నైతిక విలువలు, సమాజ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. తమ పిల్లల చదువుపై ఒత్తిడీ చేపట్టవద్దని అభిప్రాయం మేరకే ముందుకు సాగితే విజయం తథ్యమని అన్నారు. వివిధ స్థాయిల్లో అందరూ పనిచేస్తున్నప్పటికీ 25 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకోవడం శుభపరిణామం అని అన్నారు. విద్యార్థులందరూ ఒక చారిటీని ఏర్పాటు చేసుకొని సమాజసేవగా సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వేణుగోపాల్, ప్రవీణ్ కుమార్, నాందేవ్,దేవేందర్, మాధవరెడ్డి,వెంకట్రావు, నర్సింలు, మల్లయ్య, పుల్లప్ప, రవీందర్ రెడ్డిలు ఉన్నారు.

సర్కార్ బడులకి.. పెరుగుతున్న ఆదరణ

- పాఠశాలల్లో మంచి ఫలితాలు
- ఆసక్తి చూయిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరుగుతోంది.. ప్రభుత్వ పాఠశాలలు మెరుగుపడుతున్నాయి.. గతంలో ప్రభుత్వ పాఠశాలలు అంటే శిథిలావస్థలో భవనాలు విద్య బోధన , సౌకర్యాలు సరిగా ఉండవనే భావన ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులలో ఉండేది. దీంతో ప్రైవేట్ పాఠశాలలకు తల్లీదండ్రులు తమ పిల్లలను పంపించడానికి ముగ్గు చూపేవారు. ప్రస్తుతం దీనికి భిన్నంగా మారి పోయింది. ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడంతో కొన్నాళ్లుగా నుంచి ప్రభుత్వ పాఠశాలలకు డిమాండ్ పెరిగిందని భావన ప్రజలు వ్యక్తమవుతోంది. ప్రవేట్ పాఠశాలలకు గీటుగా పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉండడంతో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ప్రభుత్వం సైతం ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు ఆధునిక విద్య బోధనపై శిక్షణ అందిస్తోంది. కార్పొరేట్ పాఠశాలకు మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలో ఒకరికీ ఒకరు పోటీ తత్వం పెరిగింది. పాఠశాలలో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు పోటీపడుతున్నారు. పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టులు బోధిస్తున్నారు. విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించే విధంగా విద్యా బోధనలు చేస్తూ పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి సత్తా చాటారు.

మండలంలో 28 ప్రాథమికపాఠశాలలు 11 ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలను ఒకటి కే జీ బీ వీ పాఠశాలలు ఉన్నాయి. మండలంలోని బిజ్వార్, పులి మామిడి జెడ్పీహెచ్ఎస్ ఉట్కూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల పులిమామిడి కస్తూర్బా పాఠశాల చిన్న పొర్ల జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు . మండలంలోని నిల్ గుర్తి ఎంపీయూపీఎస్ పాఠశాల వల్లంపల్లి ప్రైమరీ పాఠశాల అవసలోని పల్లి గ్రామంలోని యుపిఎస్ పాఠశాల తదితర గ్రామాలలో ప్రభుత్వం నుంచి ప్రజా ప్రతినిధులు దాతల సహకారంతో పాఠశాలలో డిజిటల్ తరగతులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చదువులో మరింత ఉత్సాహంగా చదువుతూ ముందుండాలనే ఉద్దేశంతో వర్క్ బుక్ ద్వారా విద్యార్థులచే రాయించడం విద్య బోధనలు చేయించడం ఉపాధ్యా యులు కొనసాగిస్తున్నారు. అలాగే పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల భవనాలు అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పనులు కొనసాగుతున్నాయి.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ..



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనలు జరుగుతోంది. దీంతో విద్య బోధనలో మంచి ఫలి తం వస్తుంది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగాప్రభుత్వ పాఠ శాలలో ఉత్తీర్ణత శాతం పెరిగిపోయింది. ప్రైవేట్ పాఠ శాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలకు ప్రభుత్వపాఠశాలలో చేర్పించేవిధంగా అవగాహన వస్తుంది.

\- లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు,
నిల్‌గుర్తి గ్రామం, ఎంపీయూపీఎస్ పాఠశాల.

డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

- ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగ కుండా చూడాలని, సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమ యంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరస్తు కండిషన్‌లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్డవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యెక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పగడ్బందీగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి : ఆర్డీఓ



నవ తెలంగాణ - నారాయణపేట

పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పగడ్బందీగా పూర్తి చేయాలని నారాయణపేట ఆర్డీఓ మధుమోహన్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కౌటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు, మైక్రో అబ్జర్వర్ల కు ఎన్నికల ఓట్ల లెక్కింపు పై మంగళవారం శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటించి ఓట్ల లెక్కింపు చేపట్టా లన్నారు. జూన్ 4 న జరిగే ఓట్ల లెక్కింపు మొదటగా పోస్టల్ బ్యాలెట్ ల కౌంటింగ్ తో ప్రారంభమవుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కంటే ముందు పోలింగ్ ఏజెంట్ల తో సంతకాలు చేసుకోవాల్సి ఉంటుం దన్నారు. మాక్ పోల్ రిపోర్ట్, పోలింగ్ ప్రారంభమైన సమయం, ముగిసిన సమ యం చూసుకోవాలని చెప్పారు. పోలింగ్ రోజున వినియోగించిన ఈ వి ఎం, కౌంటింగ్ చేసే సమయంలో ఉన్న ఈ వి ఎం ఒక్కటే అని పోలింగ్ ఎజెంట్ కు చూపించి మరి సంతకాలు తీసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ లో ఎలాంటి చిన్న తప్పులకు ఆస్కారం ఇవ్వరాదని, నిర్లక్ష్యంగా వ్యవరి%శీ%చ వద్దని ఆర్డీవో సూచించారు. శిక్షణలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ సెక్షన్ 64, 65, 66, 67, 129, 136, ఫామ్ 13 ఏ , సీ డీ ల గురించి కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు , మైక్రో అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణ లో జిల్లా అధికారి కృష్ణమాచారి, ఎన్నికల విభాగం అధికారి సాయినాథ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి



నవతెలంగాణ - నారాయణపేట

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో టీడీపీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు రాములు యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాములు యాదవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ స్థాపించిన 9 నేలల్లో ఎన్నికలలో పోటీ చేసి అధికారం చేపట్టి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన గొప్ప నాయకుడని అన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దుచేసి తెలంగాణకు రెండవ స్వాతంత్ర్యం ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశం కల్పించి ఎంతోమందిని ఎమ్మెల్యేలను మంత్రులను చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. నేటికి ఎన్టీఆర్ పేరు ప్రతి తెలుగు గుండెల్లో దాగి ఉందన్నారు. తెలుగు వారి గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, రాష్ట్రంలో అనేక కొత్త కొత్త సంస్కరణలు తీసుకు రావడం జరిగిందన్నారు. మండలాలు ఏర్పాటు చేసి ప్రజలకు పాలన మరింత దగ్గరగా చేశారన్నారు. మహిళలకు ఆస్తిలో సమన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దేనని పేర్కొన్నారు. ఎన్టీ ఆర్‌కు భారత రత్న అవార్డును కేంద్రప్రభుత్వం వేంటనే ప్రకటన చేయాలని తెలుగు దేశం పార్టీ తరపున కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు భీమయ్య గౌడ్, శరణప్ప, మండల ఉపాధ్యక్షుడు వీరన్నగౌడ్, రాములు, రంగయ్యగౌడ్, రంగయ్య, సిద్ధి లింగప్ప, మహేష్, చన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి

- విత్తనాల కోసం వెళ్లిన ఆదిలాబాద్, మెట్ పల్లి రైతులపై లాఠీచార్జిని ఖండించండి
- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం డిమాండ్

నవ తెలంగాణ - నారాయణపేట

సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం విత్తనాలు, ఎరువులు 50 శాతం సబ్సిడీపై సకాలంలో అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం.. రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు 50 శాతం సబ్సిడీపై సకాలంలో అందించాలని అన్నారు. దళిత, గిరిజన, సన్న కారు రైతులకు ఉచితంగా అందించాలన్నారు. పచ్చి రొట్ట విత్తనాలకు సంబంధించి జీలుగా విత్తనాలు రాష్ట్ర వ్యాప్తంగా సరిపడే విధంగా పంపిణీ జరగడం లేదన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాలకై విత్తన వ్యాపారస్తుల దగ్గర రైతులు గుమిగూడితే వారిపై లాఠీచార్జి చేయడం, జగిత్యాల జిల్లా మెట్ పల్లి లో వ్యవసాయ కార్యాలయంలో పచ్చి రొట్ట విత్తనాలు జనము, జీలుగా విత్తనాలకై రోజుల తరబడి లైనులో నిలబడ్డ విత్తనాలు అందడం లేదని ఆందోళన చేస్తున్న రైతులపై లాఠీ ఛార్జ్ చేయడం హేయమైన చర్యగా భావిస్తూ ప్రజాస్వామిక వాదులు ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వ విధానాలు కొనసాగిస్తే వారికి పట్టిన గతే మీకు పడుతుందన్నారు. నారాయణపేట జిల్లాలో కూడా రైతులకు సరిపడా జినుగా విత్తనాలు అందడం లేదన్నారు. డిమాండ్ కు సరిపడా విత్తనాలను సరఫరా చేయాలన్నరు. రైతుకు పంటల భీమ పథకాన్ని అమలు చేస్తూ భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలన్నారు. పంట నష్టమును గ్రామ యూనిటీగా, రైతు యూనిటుగా అంచనా వేసి నష్టపరిహారం రైతు ఖాతా లలో జమ చేయాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కుటుంబం యూనిట్ గా కాకుండా రైతు యూనిట్‌గా రెండు లక్షల రుణాన్ని ఆగస్టు 15 లోపు మాఫీ చేసి, వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. రైతులు పండించిన సన్న, దొడ్డు రకాల వడ్లకు అన్నిటికీ ప్రభుత్వం బోనస్ రూ.500లు చెల్లించాలన్నారు. దేశంలో అనేక దశాబ్దాల కాలం నుంచి రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందించారన్నారు. గత పది సంవత్సరాల కాలంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగాన్ని నాశనం చేయుటకు ఉన్న సబ్సిడీలను రద్దు చేశాయని అన్నారు. అన్నిటికీ సర్వరోగ నివారిణి అన్నట్టుగా రైతుబంధు చూయించి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసగించిందన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం నిలువదు.. రైతు ఏడ్చిన రాజ్యం నిలువదు గత ప్రభుత్వ విధానాలను విడనాడి అన్నం పెట్టే అన్నదాతల అర్ధనాదాలను అర్థం చేసుకొవాలన్నారు. స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా రైతులకు సబ్సిడీలు అందించి పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరారు. రైతులను నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో పెట్టాలన్నారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జీ. వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, జీ.కృష్ణ, సహాయ కార్యదర్శి బాలకృష్ణ, బీ.నారాయణ, తాయప్ప,రాజు, సుభాష్,బాబు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దు

- వ్యవసాయ విస్తరణాధికారి రాజేష్



అమరచింత : ఖరీఫ్ సీజన్లో రైతులు పండించే పంటలకు నకిలీ విక్రయ దారులతో విత్తనాలను కొనుగోలు చేయరాదని రైతులకు మండల వ్యవసాయ విస్తరణాధికారి రాజేష్ కోరారు. మంగళవారం అమ రచింత మండ లంలోని కొంకనివాని పల్లెలో ఉపాధి కూలీలకు, రైతులకు పంట విత్తుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పంట పొలాలలో పండించే రైతులు కందులు, పత్తి, వరి, జీనుగు విత్తనాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన వ్యవసాయ విత్తనాల దుకాణాలలోని కొనుగోలు చేయాలని కోరారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు ఆ దుకాణదారులతో రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.ఆ రసీదును పంట పూర్తయ్యే కాలం వరకు అలాగే ఉంచుకోవాలని రైతులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

సిగ్నల్స్ కు అడ్డంగా.. పబ్లిసిటీ బోర్డ్‌లు

- ఇబ్బందుల్లో వాహనదారులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోనీ కృష్ణవేణి చౌక్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ కు అడ్డంగా ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన బ్యానర్లను ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సిగ్నల్స్ కనపడక పలు ఇబ్బందులకు గురవు తున్నట్లు వాహనదారులు పేర్కొం టున్నారు. కృష్ణవేణి చౌక్ లో ప్రధానంగా నాలుగు వైపుల నుంచి నాలుగు దారులకు వెళ్లే వాహన దారులకు రెండు వైపుల నుంచి ట్రాఫిక్ సిగ్నల్స్ కు విద్యా సంస్థలకు చెందిన పబ్లిసిటీ బోర్డులు అడ్డంగా ఉండడంతో ప్రాయా ణికులకు సిగ్నల్స్ కనపడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు ఈ విషయంపై చర్యలు చేపట్టి సిగ్నల్స్‌కు అడ్డం లేకుండా బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు సోషల్ మీడియా ద్వారా కోరుతున్నారు. పబ్లిక్‌గా పబ్లిసిటీ బోర్డు ట్రాఫిక్ సిగ్నల్‌లకు అడ్డంగా పెట్టిన అధికారులకు కనపడకపోవడం విడ్డూరంగా ఉందని వాహన ఛోదకులు చర్చించుకుంటుండటం కొసమెరుపు.

కౌంటింగ్‌లో తప్పులు దొర్లొద్దు

- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణలో ఎలాంటి తప్పులు దొర్లకొండ కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్స్ మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్ కేంద్రంలో జాగ్రత్తగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు , కౌంటింగ్ అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్ రోజున చేపట్టే విధి విధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కౌంటింగ్ ప్రక్రియలో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహిం చాలని సూచి ంచారు. కౌంటింగ్ సిబ్బంది సకాలంలో చేరుకునేందుకు ప్రత్యేక బస్సు లును ఏర్పాటు చేయనునట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా కౌంటింగ్ విధులను పూర్తి జాగ్రత్తతో నిర్వహించాలన్నారు. కౌంటింగ్ రోజున ఉదయం 08 గంటలకు పోస్టల్ బ్యాలట్ లెక్కింపు ప్రారంభించాలని, అనంతరం 08:30 ని.ల కు ఈ.వీ.ఎంల కౌంటింగ్ ప్రారంభం చేయాలని తెలిపారు. ప్రతి రౌండ్ కు రిజల్ట్ షీట్ లో రాసి, రిజల్ట్ ఇవ్వాలని అన్నారు. గద్వాల్ సెగ్మెంట్ పరిధిలో 16 టేబెల్స్ , అలంపూర్ సెగ్మెంట్ పరిధిలో 14 కౌంటింగ్ టేబెల్స్ ఏర్పాటు చేయనునట్లు తెలిపారు. ఆయా అభ్యర్థులకు సంబందించిన ఏజంట్ల సమక్షంలో కంట్రోల్ యూనిట్ స్విచ్ ఆన్ చేసి, కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు ఏజంట్లకు తెలియజేయాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రామ్ చందర్ , డీ.ఆర్.డీ.ఓ నర్సింగ రావు , ట్రైనర్ తిమ్మారెడ్డి , సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ కలిగిన డీలర్లతో ..
విత్తనాలు కొనుగోలు చేయాలి

- వ్యవసాయ అధికారి రాజశేఖర్



మల్దకల్ : మండలంలోని విఠలాపురం గ్రామంలోని రైతువేదికలో మంగళవారం నాణ్యమైన విత్తనాల కొనుగోళ్లపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేయబడిన లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు సమయాలలో తప్పనిసరిగా రశీదుపై విత్తన కంపెనీ , విత్తన రకం పేరు , లాట్ నెంబర్ , డీలర్ సంతకం తప్పకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. లూజ్ సంచులు ,పగిలిన ప్యాకెట్ ,డబ్బాల విత్తనాలు , గడువు ముగిసిన విత్తనాలు కొనుగోలు చేయవద్దని పేర్కొన్నారు. విత్తన ప్యాకెట్ సీల్ ఉన్నదా.. లేదా.. విత్తన ప్యాకెట్‌పై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలన్నారు. రైతులు అధిక దిగుబడి వచ్చే మంచి పేరు గల విత్తనాలను ఎంచుకోవాలని సూచించారు. అదేవిధంగా పత్తి విత్తనం బోల్ గార్డ్ 2 ప్యాకెట్ ధర రూ.864లు మాత్రమేనన్నారు. అలాగే చెర్లగార్లపాడు, మల్దకల్ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు సుజాత ,రాహుల్ గ్రామాలలో రైతు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలకేంద్రంలో..



మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 9:00 గంటల నుంచి 11:00 గం"వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతులకు రైతు వేదికల నుంచి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాల ఎంపికలో అవగాహన కల్పించారు. 2024 సంవత్సరంలో పంటల ధరల విశ్లేషణ, పత్తి రకాల పై చర్చ , నేలలో కర్బన శాతం పెంచుటకు సంబంధించి పచ్చిరొట్ట, పశువుల ఎరువు, పంట అవశేషాలు కలియదున్నడం పై వివరించారు. అనంతరం రైతులు, శాస్త్రవేత్తలకు ముఖాముఖీ చర్చ , సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏడీఏ గద్వాల సంగీత లక్ష్మి , వ్యవసాయ విస్తరణ అధికారులు , రైతులు వీక్షించారు . అనంతరం ఏ డీ ఏ సంగీత లక్ష్మి మాట్లాడుతూ రైతులకు విత్తనాల కొనుగోలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లూజుగా ఉన్న సంచులలో విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రశీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. బిల్లును పంట కాలం పూర్తయ్యేవరకు భద్రంగా దాచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.

పకడ్బందీగా కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల / నారాయణపేట

జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బీ. ఎం. సంతోష్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌తో, నారాయణపేట జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు సకల ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా





చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ కట్టు దిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జూన్ 4న ఉదయం 8:00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవీఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ నిర్వహించే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తీసుకొని వెళ్లడానికి వీలులేదని అన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జిగా నియమించాలని అన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రామ్ చందర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నరేష్ , నారాయణపేటలో ఎన్నికల విభాగం అధికారులు రాణి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు జి.రాజు, మండల కార్యదర్శి బీ. నరసింహ

నవతెలంగాణ - అలంపూరు

అలంపూర్ వరద బాధితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని జిల్లా కమిటీ సభ్యుడు జి.రాజు, మండల కార్యదర్శి బీ. నరసింహ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ మంజులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు , మండల కార్యదర్శి మాట్లాడుతూ అలంపూర్ కు 2009 వ సంవత్సరంలో వరదలు వచ్చాయని, 2013 లో ప్రభుత్వం 43 ఎకరాల భూమిని కొనుగోలు చేసిందని, బాధితులకు పట్టాలు కూడా పంపిణీ చేశారని, ఇప్పటివరకు స్థలాలు చూపించలేదని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని, దాని ఫలితంగా కలెక్టర్ స్పందించి ప్లాట్లలో కంప చెట్లు తొలగించి రూపు చేశారని, పట్టాలు తీసుకున్న వారిలో అనర్హులు ఉన్నారని ఇచ్చిన పట్టాలను వెనక్కి తీసుకొని స్లిప్పులు ఇచ్చారని, నేటికీ ప్లాట్లు పంపిణీ చేయలేదని తాసిల్దార్ కు తెలిపారు. ప్రజా



ప్రతినిధుల అలసత్వం వల్ల బాధితులకు న్యాయం జరగలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బాధితులకు ప్లాట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కె.నాగరాజు, ఆశన్న పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ..
ఇద్దరు యువకుల మృతి







మక్తల్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మక్తల్ పట్టణ శివారులోని దండు మలుపు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. మక్తల్ పట్టణం నుంచి ఫోటో వీడియో గ్రాఫర్స్ రాఘవేంద్ర చారి, మున్నూరు వెంకటేష్‌లు మరో యువకుడితో కలిసి ధన్వాడ మండలం పూసల్ పాడ్ గ్రామంలో వీడియో గ్రాఫర్ రవి తల్లీ అంత్యక్రియలకు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా.. మక్తల్ పట్టణ శివారులోని దండు వద్ద కర్ణాటకకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో రఘు, మున్నూరు వెంకటేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్ర గాయాల పాలైన మరో యువకుడు చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఒకే పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడంతో విషాదచాయలు అలుముకున్నాయి.

పరామర్శించిన ఎమ్మెల్యే..

మక్తల్ శివారులోని దండు మలుపు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన మృతదేహాలను సందర్శించి, బాధిత కుటుంబాలను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పరామర్శించారు.



పులకుర్తి తిరుమల్ రెడ్డికి ఘన నివాళి





నవతెలంగాణ - అయిజ

అయిజ మండల రాముడన్న సైన్యం ఆధ్వర్యంలో పులకుర్తి తిరుమల్ రెడ్డి జయంతి సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ సంకపురం రాముడు, ఆయన గురువు జ్ఞాపకార్థంగా అయిజ పట్టణంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అయిజ మండలంలో అనేక గ్రామాలలో 2024 సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తీర్ణులై విద్యార్థు లకు ప్రథమ, ద్వితీయ స్థానాలలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు శంకరనారాయణ డిక్షనరీ బుక్స్‌ను విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అంద జేశారు. అనంతరం అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ దానం చేసిన ఒక్క యూనిట్‌తో ప్రాణం కాపాడవచ్చని పేర్కొన్నారు. శిబిరాలు నిర్వహిస్తూ రక్తనిధి కేంద్రాలకు రక్తం అందిస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. ఉత్తనూర్ తిరుమల్ రెడ్డి జయంతి సందర్భంగా సంకాపురం రాముడు నిర్వహించిన ఈ కార్యక్రమం గొప్పదని రక్త దాన శిబిరం ద్వారా అనేక మందికి రక్తం లేని వారికి రక్తం అందించడం ప్రాణాలను కాపాడిన వారవుతారని ఇది మంచి ఆలోచన అని అన్నారు.కార్యక్ర మంలో అయిజ మున్సి పాలిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, అయిజ మండలంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు ఎంపీ టీసీలు, జెడ్పీటీసీలు, వార్డు మెం బర్లు ,బీఆర్ఎస్ అభిమాన శ్రేణులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఉత్తనూర్ గ్రామంలో..

అయిజ మండల కేంద్రం ఉత్తనూర్ గ్రామంలో తిరుమల్ రెడ్డి 60 వ జయంతిని తిరుమల్ రెడ్డి సతీమణి మార్కెట్ యార్డ్ చైర్మన్ సువర్ణమ్మ ఆధ్వ ర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అల్లం పూర్ ఎమ్మెల్యే విజయుడు, అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు వివిధ గ్రామాల మాజీ సర్పం చులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆయన అభిమా నులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఆ మహనీయుడు ఎంపీపీ , జెడ్పీటీసీగా చేసిన సేవలు ఏనలేనివని అన్నారు. ఉత్తనూర్ గ్రామానికి చేరుకొని ఆ మహనీయుడి విగ్రహం ముందు నివాళులర్పించారు.

నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి

- వ్యవసాయ విస్తరణాధికారి మల్లేష్

అమరచింత : వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ ల దగ్గరనే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు మండల వ్యవసాయ విస్తరణాధికారి మల్లేష్ సూచించారు. మంగళవారం అమరచింత మండలంలోని మిట్ట నందిమల్ల, ఈర్లదిన్నెలో రైతులకు పంటలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మండలంలోని గుర్తింపు పొందిన వ్యవసాయ విత్తనాల దుకాణాలలో మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు. విత్తనాల దుకాణాలలో లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు. విత్తనాలను కొనుగోలు చేసిన వెంటనే ఆ దుకాణదారులతో రసీదును తీసుకోవాలని, ఆ రసీదును పంట కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులను మోసం చేసేందుగాను నకిలీ విత్తన దారులు గ్రామాలలో తిరిగి రైతులకు విత్తనాలను విక్రయించేందుకు వచ్చే ఆ వ్యాపారులను గుర్తించి వ్యవసాయ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించి వారిని పట్టీయాలని రైతులకు ఆయన కోరారు. ఈ



కార్యక్రమంలో మిట్ట నందిమల్ల మాజీ సర్పంచ్ సర్వారెడ్డి, రైతులు చుక్క ఆశి రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.